**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 15 నవంబర్, 2020.

ఇసుక కొరత నివారణకు ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించడం కాకుండా ప్రభుత్వ ఏజెన్సీల ద్వారానే సరఫరా చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

ఈ సంవత్సరం కురిసిన వర్షాల వల్ల అన్ని నదుల్లో వరదలు వచ్చి ఇసుక పుష్కలంగా అందుబాటులో ఉంటున్నప్పటికీ ప్రభుత్వ ఆంక్షల వల్ల ఇసుక కొరత ఏర్పడి భవన నిర్మాణ పరిశ్రమ రాష్ట్రంలో సంక్షోభంలోకి పోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక సమస్యపై చేస్తున్న ప్రయోగాల వల్ల భవన నిర్మాణ పరిశ్రమ మొత్తం రోజు రోజుకు సంక్షోభంలోకి పోతున్నది. ఇసుక నుండి వచ్చే ఆదాయాన్నే ప్రభుత్వం పరిగణలోనికి తీసుకుంటుంది తప్ప ఇసుక కొరత వల్ల ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా భవన నిర్మాణ పరిశ్రమ ఆగిపోతే సిమెంటు, స్టీలు, కలప, టైల్స్, ఎలక్ట్రికల్ గూడ్స్, తదితర వ్యాపారాలు సంక్షోభంలోకి పోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదు. సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరకక అర్థాకలితో అలమటిస్తున్నా ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదు. ఇప్పుడు కొత్తగా ప్రయివేటు ఏజెన్సీలను రంగంలోకి దించడం ద్వారా ఇసుక సమస్య మరింత క్లిష్టమవుతున్నది. ఈ చర్య పెద్ద పెద్ద ప్రయివేటు కంపెనీలు, బడా వ్యాపారస్తులు రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని కొల్లగొట్టడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం కొత్త ప్రయోగాలు పోకుండా ఈ క్రింది చర్యలు చేపట్టాలని కోరుచున్నాము.

**(1)** రాష్ట్ర ప్రభుత్వ మైనింగ్ డిపార్ట్‌మెంటు లేదా రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారానే ఇసుక క్వారీలుగానీ, డిపోలు గానీ నిర్వహించాలి. ప్రయివేటు ఏజెన్సీలకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలి.

**(2)** పేద, మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇవ్వాలి.

**(3)** ఇతర రాష్ట్రాలు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, భువనేశ్వర్ లాంటి నగరాలకు ఇసుక రవాణా, ఎగుమతులను నిషేధించాలి. రాష్ట్రంలో ఇసుక ఈ రాష్ట్రంలోనే వినియోగింపబడాలి.

**(4)** బిల్డర్స్‌కు లేదా కాంట్రాక్టర్లకు ఆఫ్‌లైన్‌లో ఇసుకను టన్ను రూ. 250లకు మించకుండా ఇవ్వాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి